నేటి దినపత్రిక
సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 27, మార్చి 2025 పేజీలు - 8

# జై భవాని జ్యూవెలర్స్ యజమానిని పట్టుకున్న పోలీసులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో బోర్డు తిప్పేసిన జై భవాని జ్యూవెలర్ యజమాని జితేందర్ లాల్, మధు రాములు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన పోలీసులు. యాదగిరిగుట్టలో ప్రజల తాకట్టు పెట్టిన బంగారం, వెండి ఆభరణాలతో పాటు డబ్బులతో ఉడాయించిన జై భవాని జ్యూవెలర్స్ యజమానిని చిట్యాల వద్ద పట్టుకున్న పోలీసులు. అతని వద్ద నుంచి ఒక కేజీ 185 గ్రాముల బంగారం, ఒక కేజీ 946 గ్రాముల బంగారం సౌత్ ఇండియా బ్యాంకులో తాకట్టు పెట్టినట్టు గుర్తించిన పోలీసులు. అరవై నాలుగు కేజీల అరువందల ఇరవై గ్రామాల వెండి ఆభరణాలను సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేసిన పోలీసులు.



## పది పరీక్షలు ప్రశాంతం

### పరీక్షా కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్




డిండి, మేజర్‌న్యూస్ ; మండల కేంద్రంలో రెండు సెంటర్లలో గత నాల్గు రోజులుగా నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జర్గుతున్నట్లు మండల విద్యాదికారి గోప్యానాయక్‌తో కలిసి పరీక్షా సెంటర్లను సందర్శించిన మండల తహసీల్దార్ అంజనేయులు అన్నారు. బుదవారం వారు విలేకర్లతో మాట్లాడుతు 21 నుండి ప్రారంబమైన పరీక్షల్లో మండల పరదిలోని పాఠశాలల నుండి 400 మంది పరీక్షలు వ్రాస్తుండగా అందులో బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాల నుండి కీర్తన అనే అమ్మాయి వ్రాయడం లేదని నిత్యం ఆప్‌సెంట్‌గా చూపడం జర్గుతుందని, తెలుగు పరీక్ష రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండి అబ్బాయి ఒకరు హాజరుకాలేదని తదపరి పరీక్షలు నిత్యం వ్రాస్తున్నట్లు తెలిపారు. మోడల్ పాఠశాలలో 180 మంది, బాలికల గురుకుల ఆశ్రమ పాఠబాలలో 219 మంది మిగతా 2లో

## గ్రామీణ విలేకరుల పునాదుల మీద నిర్మించిన సంఘం టియుడబ్ల్యూజే, (ఐజేయు)

- చిత్తశుద్ధి అంకిత భావంతో సంఘం కోసం పని చేయాలి
- నల్లగొండ జిల్లా అనగానే ఉద్యమాలు గుర్తుకొస్తాయి
- టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ







చండూర్, మేజర్ న్యూస్ : గ్రామీణ విలేకరుల పునాదుల మీద నిర్మించిన సంఘం టియుడబ్ల్యూజె (ఐజేయు) సంఘం అని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ హలీ పేర్కొన్నారు. చండూరు మండల కేంద్రంలో బుధవారం రాజశ్రీ బంకెట్ హాల్లో జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన టియుడబ్ల్యూజే, ఐజేయు జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా కమిటీనీ బద్దత పెంచి సామాన్య సభ్యులకు జవాబిదారిగా ఉండి వారి సందేహాలు నివృత్తి చేసే అవకాశం కేవలం జిల్లా కమిటీకి ఉందన్నారు. నల్గొండ జిల్లా సంఘం సాధించిన విజయాలు కావచ్చు, ఇతర పోరాటాల పైన కమిటీ సభ్యులకు అవగాహన ఉందని ఒకసారి సమీక్షించుకోవాల్సిన అవసరం పట్ల సంపూర్ణ అవగాహన ఉండగలిగితేనే సామాన్య సభ్యులకు జవాబుదారీగా ఉండి వాళ్లకు ఉన్న సందేహాన్ని నివృత్తి చేసే అవకాశం జిల్లా కమిటీకి ఉందన్నారు. టీయూడబ్ల్యూజే, ఐజేయు సంఘానికి చలపతిరావు శ్రీకారం చుట్టారన్నారు. మన సంఘానికి 70 ఏళ్ల చరిత్ర ఉందని, ఈ సంఘానికి కార్మిక సంఘాలకు ఏవైతే హక్కులు ఉంటాయో మన సంఘానికి కూడా అవే ఉంటాయన్నారు. వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో ఇతర విభాగాల్లో పనిచేస్తున్న సుప్రసిద్ధ పాత్రికేయులంతా ఈ సంఘం అనే మహా వృక్షం కిందనే ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ఈ సంఘాన్ని విచ్ఛిన్నం మిగతా 2లో

# నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- ఆరోగ్య సమస్యలు రాకుండా మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆరోగ్య సమస్యలు రాకుండా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఇన్ పేషెంట్లు, ఔట్ పేషెంట్లు, మందులు, ఇతర స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. బుధవారం ఓపి పేషంట్ల వివరాలను డాక్టర్. శ్రీదేవితో అడిగి తెలుసుకున్నారు. బుధవారం చింతపల్లి పిహెచ్‌సికి 84 మంది రోగులు రాగ, కొంతమంది ఇన్ పేషెంట్లు, అవుట్ పేషంట్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి ద్వారా వివరాలను కనుక్కున్నారు. ఆసుపత్రి ఏ సమస్యతో వచ్చారని ఏ జబ్బుతో బాధపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కెనాన్ ద్వారా అందిస్తున్న సేవలను డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సిలో కాన్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు .మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితో పాటు,



వారి పిల్లలు బాగుంటారని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక



విద్యాలయాన్ని తనిఖీ చేసి పిల్లలతో ముఖాముఖి మాట్లాడారు. తరగతి గదిలోకి వెళ్లి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. పాఠశాల కిచెన్ గది బాగా లేకపోవడం, రూఫ్ సరిగా లేకపోవడంతో డిఇఓతో మాట్లాడి వెంటనే వాటిని బాగు చేయించాలని, నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో తాగునీటి సరఫరా, తదితర అంశాలపై దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులతో మాట్లాడారు. తాగు నీటి ఎలా ఉందని ఏఈని అడిగి తెలుసుకున్నారు. హరిజనాపురంలో వాటర్ ట్యాంకు పాతబడిపోయిందని, కుర్మపల్లి, కురుమేడ్ గేట్ల వద్ద సమస్య ఉండగా, ఇది వరకే డిఎంఎఫ్టి ద్వారా జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారని, పనులు మొదలు పెడుతున్నామని ఏఈ చెప్పారు. హరిజనపురంలో కొత్త వాటర్ ట్యాంకు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతేకాక అప్పటివరకు నీటి ఇబ్బందులు లేకుండా కొత్త బోర్ వేసుకునేందుకు కలెక్టర్ అనుమతించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీవో సుజాత, మిషన్ భగీరథ ఏఈ అధికారులు తదితరులు ఉన్నారు.



సూర్య



# ఇసుక అక్రమ రవాణ చేస్తున్న ట్రాక్టర్ల సీజ్

## తదుపరి చర్యలకై మైనింగ్ శాఖకు అప్పగింత

### యస్.ఐ. రాజు



డిండి, మేజర్‌న్యూస్ ; మండల పరిదిలోని గోనబోయినపల్లి గ్రామానికి చేందిన రెండు ట్రాక్టర్లలో బుదవారం ఉదయం ఇసుకను ఆక్రమంగా తరలిస్తుండగా తగిన సమాచారం మేరకు సిబ్బందితో వెల్లి, ప్రతాప్ నగర్ శివారులో పట్టుకుని సీజ్ చేసినట్లు యస్.ఐ. రాజు తెలిపారు. ట్రాక్టర్ నెంబర్లు 1) ఎపి 27యుబి 6670, 2) టిజి 05 సి2383 వాటి డ్రైవర్లు అజయ్, కృష్ణలపై కేసు నామోదుచేసినట్లు, తదుపరి చర్యల నిమిత్తం మైనింగ్ అధికారులకు రిపోర్టులను పంపినట్లు తెలి పారు. ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడుతు అనుమతులు లేకుండా ఇసుకును రవాణ చేయవద్దని, పరిమితులుంటేనే రవాణ చేయాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తప్పవని, తగు జాగ్రత్తలు వహించాలని ట్రాక్టర్ యాజమానులను హెచ్చ రించారు. మండల పరిదిలోని దాసరినమిలిపూర్, తదితర గ్రామాల నుండి నిత్యం ఎడ్ల బండ్లతో చుట్టు పక్కల గ్రామాలకు ఇసుకను తరలించడం జర్గుతుందని పట్టు కునే నాదులు లేరని, ఇసుక ముఖ్యమా..? దాన్ని తరలించే వాహనం ముఖ్యమా...? అని పలువురు ప్రశ్నించడం కోసమేరుపు.

# రాజపేట తహసీల్దారుగా అనిత బాధ్యతల స్వీకరణ



రాజపేట, మేజర్ న్యూస్ : రాజాపేట మండల తహసీల్దారుగా బుధవారం ఇంద్రకర్ అనిత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాహాసీల్దారుగా పనిచేసిన దామోదర్ యాదవ్ సీసీఎల్ఏకు బదిలీ పై వెళ్లారు. సీసీఎల్ఏలో పనిచేస్తున్న ఇంద్రకర్ అనితను యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ చేసి రాజాపేట తహసీల్దారుగా నియమించారు. ఈ సందర్భంగా నాయబ్ తాహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ రమేష్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని అనిత తెలిపారు.

# ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి వెనక్కి తగ్గేదేలే

## మీరు హింస చేస్తా అంటే మేమేం చేతులు కట్టుకొని కూర్చులేదు

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్లూరి అశోక్ గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి అక్రమ కేసులు నిరసనగా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ దగ్గర ధర్నా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఉట్లూరి అశోక్ గౌడ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజవర్గంలో రాచరిక పాలన నడుస్తుంది. ఎందుకంటే మొన్న పట్టణ బిజెపి అధ్యక్షుడు మీడియా సమావేశంలో ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్‌లు వ్యాపారస్తుల నుండి డబ్బులు వసూలు చేసినట్టు అవినీతి గురించి ప్రశ్నించి స్థానిక ఎమ్మెల్యేని వివరణ కోరగా ప్రవీణ్ మీద అక్రమంగా కేసులు బనాయించినారు. అంటే వాక్ స్వాతంత్ర, స్వేచ్ఛ ప్రతిపక్ష నాయకులకు లేదా దాంతోపాటు కాంగ్రెస్ నాయకులు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు. వారి పైన ఎలాంటి కేసులు పెట్టకుండా ద్వంద వైఖరిని అవలంబిస్తున్నారు. చేసిన ఆరోపణలను తప్పు అని నిరూపించే దమ్ము లేక ఇలాంటి పిరికి చర్యలకు పాల్పడుతున్నారు. కేసులకు వెనక్కి తగ్గేది లేదు ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి వెనక్కి తగ్గేది లేదు మీరు హింస చేస్తా అంటే మేమేం చేతులు కట్టుకొని కూర్చులేదు. ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులరా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి మీ ఆగడాలకు, దౌర్జన్యాలను ప్రజలు సీరియస్ గా గమనిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోకపోతే.. అదే ప్రజలు రానున్న రోజుల్లో కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరిస్తున్నాం.వచ్చే ఎన్నికల్లో మీ అవినీతి నీ ఎండగట్టి ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని బిజెపి దమ్ము ఏంటో చూపిస్తాం .ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, కార్యదర్శి కాదూరి అచ్చయ్య, స్టేట్ సెల్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, మండల మాజీ అధ్యక్షులు సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి ,జెల్లా భానుచందర్, పట్టణ ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్ గౌడ్, కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బుచ్చిబాబు ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సుదుగు రాజిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రంగసత్యం, భువనగిరి శ్యాంసుందర్, కళ్లెం శ్రీను, తాళ్ల భాస్కర్ రెడ్డి, కర్రే బీరు మల్లయ్య, గజం సంతోష్, పలుగుల సురేష్, వాల్మీకి, అజయ్, ఆకుల దేవేందర్, గుండ్లపల్లి మధు, బండ కింది సాయి దొమ్మాట నరేష్ శ్రీకాంత్ విజయ్ గోపాల్ ప్రమోద్, గణేష్ చారి, శివరాత్రి శ్రీశైలం, సంద ప్రవీణ్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ విలేకరుల పునాదుల మీద నిర్మించిన సంఘం టీయుడబ్ల్యూజే, (ఐజేయు)

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని కొన్ని మూకలు, శక్తులు అన్ని ప్రయత్నాలు చేసినా సాధ్యం కావడం లేదన్నారు. ఈ రాష్ట్రంలో జర్నలిస్టులకు మన సంఘం మీదనే విశ్వాసం ఉందని వెల్లడించారు. గతంలో గ్రామీణ విలేకరులను జర్నలిస్టుగా కాకుండా ఒక భూస్వామి తన పాలేరుపట్ల ఏ విధంగా చూస్తారో గ్రామీణ, మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులను పత్రికా యాజమాన్యాలు ఆ విధంగా చూసేయన్నారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇదే నల్లగొండ గడ్డ సూర్యాపేటలో విలేకరులందరికీ అక్రిడేషన్లు ఇప్పించే విధంగా ఒప్పించన ఘన చరిత్ర నల్గొండ జిల్లాకు ఉందన్నారు. నిజమైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్, హెల్త్ కార్డులు వచ్చేంతవరకు మన సంఘం పోరాటం చేసి సాధించుకోవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి కే.రామనారాయణ మాట్లాడుతూ జర్నలిస్ట్ సంక్షేమం కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించి నేడు జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత పియూడబ్ల్యూజే అన్నారు. అక్రిడేషన్, ఆరోగ్య బీమా, హెల్త్ కార్డులు అందించామన్నారు. జర్నలిస్టుల సంక్షేమ ఫలాల కోసం టియుడబ్ల్యూజె (ఐజేయు) రాజలేని పోరాటం చేసిందన్నారు జర్నలిస్టుల కుటుంబాలకు యాజమాన్యాల నుండి రక్షణ లేకున్నా తమ సంఘం పోరాటాల ఫలితంగా జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలియజేశారు. తమ సంఘమిచ్చే పిలుపులో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని అన్ని రకాల కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని అందుకు రాష్ట్ర సంఘం నుండి అన్నివేళలా అండదండలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మెల నాగయ్య, రాష్ట్ర నాయకులు దోసపాటి సత్యనారాయణ, వనం వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదరి యాదగిరి, కార్యదర్శి డి.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న, నల్గొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వి.చంద్రశేఖర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గం అధ్యక్షులు ఎరుకల వంశీ, రాపోలు సుధాకర్, సీనియర్ నాయకులు ఆకుల రమణయ్య, శ్రీధర్ రెడ్డి, మహేశ్వరం సతీష్, జక్కుల నాగరాజు, ప్రకాష్, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, గిరిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశం అనంతరం జర్నలిస్టు సంఘాల నాయకులను రాష్ట్ర నాయకులు మెమోంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు.

# పది పరిక్షలు ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి)

వ్రాస్తున్నట్లు తెలిపారు. బుదవారం స్తానిక తహసీల్దార్ అంబటి అంజనేయులు మండల విద్యాధికారితో కలిసి రెండు సెంటర్లను సందర్శించి విద్యార్దులు పరిక్షలు వ్రాస్తున్న తీరును గమణించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు, విద్యారినీ విద్యార్దులు పరిక్షలు ప్రశాంతగా వ్రాస్తున్నారని అన్నారు. విద్యార్దులు పరిక్ష సెంటర్లకు ముందుగానే చేరుకుని ఎలాంటి ఆందోళనకు గురుకాకుండా ప్రశాంతంగా పరిక్షలు వ్రాసి ఉత్తిర్ణులు కావాలని కోరారు. పరిక్షా సెంటర్లలో విద్యార్దులకు మౌలిక వసతులకు లోటురాకుండా చూడాలని కోరారు.

# వికలాంగులు సమస్యలు పరిష్కరించి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

## - భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ - సమస్యలు పరిష్కరించాలని కొబ్బరి పీసుతో నిరసన

మునుగోడు, మేజర్‌న్యూస్ : వికలాంగులు సమస్యలు పరిష్కరించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తీరును నిరసిస్తూ కొబ్బరి పీసు తింటూ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి వికలాంగుల సంక్షేమానికి 3000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రాకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది వికలాంగులు అనేక సమస్యలతో అల్లాడిపోతు దుర్భర జీవితాలు గడుపుతుంటే రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టడుగున ఉన్న వికలాంగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయకుండా ప్రజా పాలన పేరుతో సంబరాలు చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న తీరు



దురదృష్టకరమన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పెన్షన్ 6000కు పెంచుతామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టానికి సమర్థవంతంగా అమలు చేస్తామని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజస్థాన్, ఛత్తీస్గఢ్ తమిళనాడు రాష్ట్రాల తరహాలోని తెలంగాణ వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. లేని పక్షంలో వేలాదిమంది వికలాంగులతో అసెంబ్లీని ముట్టడిస్తామని వెల్లడించారు. సంఘం మునుగోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి, సంగం మునుగోడు మండల ఉపాధ్యక్షులు ఓంటేపాక ముత్తయ్య, సంఘం చింతపల్లి మండలం అధ్యక్షులు నర్రావుల నరేందర్, సంఘం చండూరు మండలం అధ్యక్షులు ఆకారపు వెంకన్న, సంఘం జిల్లా మహిళా నాయకురాలు గుండెబోయిన అలివేలు, సంఘం చండూరు మండలం మహిళా అధ్యక్షురాలు కారింగ్ రేణుక, చండూరు మండల ఉపాధ్యక్షులు పల్లెగోని రవి సంగం మున సంఘం ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య, సంగం చండూరు మండలం యూత్ అధ్యక్షులు బొమ్మరగోని శ్రీకాంత్, సంఘం కొరటికల్ గ్రామ శాఖ నూతన అధ్యక్షులు రొమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### అఖిల భారత యాదవ మహాసభ గుర్రంపోడు

# మండల ప్రచార కార్యదర్శిగా చిర్రబోయిన వెంకటేశ్వర్లు యాదవ్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : అఖిల భారత యాదవ మహాసభ గుర్రంపోడు మండల ప్రచార కార్యదర్శిగా గుర్రంపోడు మండలంలోని తెరాటి గూడెం గ్రామానికి చెందిన చిర్రబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన యాదవ మహాసభలో జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొం డలు యాదవ్ చేతుల మీదుగా చిర్రబోయిన వెంకటేశ్వర్లు నియామక పత్రాన్ని అందుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గుర్రంపోడు మండల అఖిల భారత యాదవ మహాసభ ప్రచార కార్యదర్శిగా తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ కు,జిల్లా కార్యవర్గ సభ్యులకు, మండల యాదవ మహాసభ అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య యాదవ్‌కు, యాదవ సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి యాదవ మహాసభ మండల ప్రచార కార్యదర్శి పదవిని కేటాయించిన సందర్భంగా గుర్రంపోడు మండలంలోని యాదవ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, యాదవ సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అఖిల భారత యాదవ మహాసభ గుర్రంపోడు మండల ప్రచార కార్యదర్శిగా వెంకటేశ్వర్లు నియామకం పట్ల దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య యాదవ్, కొప్పోలు మాజీ ఎంపీటీసీ ఆవుల వెంకన్న యాదవ్‌లు వెంకటేశ్వర్లును అభినందించారు.

# డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన




తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్‌లో సైబర్ నేరాలపై, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ నికోలస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా ఏటిఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని కోరారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగంగా ప్రయాణించవద్దని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకన్నగౌడ్, కానిస్టేబుల్ హరిబాబు, సైదులు, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, ఈశ్వరచారి, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాలను నివారించడానికి

# సోలార్ బ్లింకర్స్, బార్కెడ్ల ఏర్పాటు




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామ సమీపంలోని చెరువు కట్ట మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడానికి హైదరాబాద్ శుభ ఫెర్టిలిటీ హాస్పిటల్ ఎండి గోరంటి వినయ్ కుమార్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డులను,రెండు సోలార్ బ్లింకర్స్, రెండు బార్కెడ్లను బుధవారము చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మరియు ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంటి వినయ్ కుమార్ రెడ్డినీ మరియు మూలమలుపు వద్ద చెట్లను చదును చేసిన ప్రదీప్ రెడ్డిని వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాములు, ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్, ఎస్సైలు భాస్కర్ రెడ్డి, వంశీ, ఏఎస్ఐ సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి



నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కారింగుల లక్ష్మణ్ (24) తండ్రి యాకసాయిలు గత కొన్ని రోజుల నుండి విద్యుత్ శాఖలో విద్యుత్ బిల్లుల ఆపరేటర్‌గా (ప్రైవేట్ వర్కర్)గా పనిచేయుచున్నాడు.కాగా బుధవారం సాయంత్రం గ్రామంలోని గడ్డమీది బజారులో మెయిన్ లైన్ వైరు తెగడంతో ఆ గ్రామ విద్యుత్తు లైన్మెన్ లక్ష్మణ్‌కు విషయాన్ని చెప్పి ఆ విద్యుత్తు లైన్‌ను రిపేరు చేయమని సమాచారం అందివ్వడంతో అతను స్తంభం పైకి ఎక్కి రిపేరు చేస్తుండగా దానిపైన ఉన్న 11 కెవి వైరు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై ఒక్కసారిగా కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే లక్ష్మణ్ మృతి చెందినట్లు వైద్యులు చెప్పినట్లు వారు తెలిపారు.

# బీసీల రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి

### నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ



నల్గొండ, మేజర్‌న్యూస్ : బుధవారం నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని యాదవ భవన్‌లో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఓయూ జేఏసీ చైర్మన్ ఎనుగంటి రాజు నేత మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామన్న 42% రిజర్వేషన్లకు వెంటనే చట్టబద్ధత కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయాలని చూస్తే సరైన పద్ధతి కాదని చట్టం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు వెంటనే రిజర్వేషన్లు పెంచే బిల్లుకు జీవో తీసి గవర్నర్‌కు పంపాలని తెలిపారు. గవర్నర్ సంతకం తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి పంచాయతీ ఎన్నికలకు బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలిపారు. అలా కాకుండా కేవలం రాజకీయాల కోసం, బీసీలను మళ్ళీ మోసం చేయాలని కుటిల ప్రయత్నాలను మానుకోవాలని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో బీసీలకు 20వేల కోట్ల రూపాయలు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు వెంటనే బీసీ బందు ప్రకటించి నిరుద్యోగ బిసి యువతకు 25 లక్షల రూపాయల రుణ సహాయం సబ్సిడీ కింద మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 50 సంవత్సరాల బీసీల పోరాట యోధుడు ఆర్.కృష్ణయ్య మీద కొంతమంది పగటి వేషాగాళ్లు ఆయన వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఆయననే విమర్శించే పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఆర్.కృష్ణయ్య గత అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా బీసీల కోసం రెండు వేలకు పైచిలుక జీవోలు సాధించారని, 1500 గురుకుల పాఠశాలలు తీసుకువచ్చారని, 6000 సంక్షేమ హాస్టల్ మంజూరు చేపించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని, తద్వారా 30 నుంచి 40 లక్షల మంది విద్యార్థులు నేడు ఉచితంగా విద్యను అభ్యసిస్తున్నారు తెలిపారు. ఆర్.కృష్ణయ్య పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్‌లు మెస్ బకాయిలు విడుదల చేయాలని నిరంతరం కొట్లాడుతూ ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని నాయకులు తెలిపారు. అలాంటి వ్యక్తి మీద విమర్శలు చేసే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించాలి లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తమ మంత్రి వర్గంలో బీసీలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్పొరేషన్లలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్ పోస్టులు ఇవ్వాలని, అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీల జనాభా దామాషా ప్రకారం 11వేల కోట్ల బడ్జెట్ను 50వేల కోట్ల రూపాయలకు పెంచి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిజెపి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం పార్లమెంట్లో ప్రవేశం పెట్టింది దానిని రాష్ట్రాలకే అమలు చేస్తే పూర్తి అధికారాన్ని ఇచ్చింది బీహార్ కేరళ తమిళనాడు ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం లేదు. కానీ రేవంత్ రెడ్డి సర్కారు అత్యుత్సాహంతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10% అమలు చేస్తున్నది. ఉన్నత వర్గాలలో ఎంతమంది పేదలు ఉన్నారు వారి జనాభా ఎంత అని ఎన్నోసార్లు లెక్కలు తీయాలని బీసీ సంఘాలు అడిగిన ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు నేత, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్, యాదవ హక్కుల రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు చెల్ల కోటేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి సట్టు యాదగిరి, జిల్లా కార్యదర్శి సూర ముత్యాలు, దేవులపల్లి నరసింహ హరిబాబు, లింగయ్య యాదవ్, జలుకంటి జానయ్య, అంబటి శివ, నామాని ఆనంద్, ఎనుగంటి మధు, మోదాల రాంబాబు యాదవ్, మోదాల శ్రీనివాస్ యాదవ్, తాళ్ల భద్రయ్య, జానపాటి శంకర్, గుండెబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య


# ఘనంగా సాంబశివుడు 14వ వర్ధంతి



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో సాంబశివుడు, రాములన్న అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారి పరమేష్ ఆధ్వర్యంలో సాంబశివుడు 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం సాంబశివుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై సాంబశివుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, కడెం మల్లయ్య, మార్కెట్ డైరెక్టర్ గాదరబోయిన ఉప్పలయ్య, పయ్యంల వెంకన్న, కందుకూరి ప్రవీణ్, కందుకూరి శ్రీను, వేల్పుల కిరణ్, నాగారం మండలం కన్నెబోయిన నాగరాజు, సోమయ్య, యాదగిరి, కొండయ్య, కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

***వలిగొండ :*** మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి అజ్ఞాత జీవితాన్ని వదిలిన





సోదరులు కొనపూరి సాంబశివుడు రాములు ప్రత్యేక తెలంగాణ మలివిడత ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన యోధులని మరణించిన ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన వ్యక్తులు కోనపురి బ్రదర్స్ అని భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గోకారం స్టేజీల వద్ద కోనపూరి అయిలయ్య అలియాస్ సాంబశివుడి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కోనపూరి స్వర్ణలత అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో క్రియాశీలకంగా ఉండాల్సిన వ్యక్తులు భౌతికంగా దూరం మవడం బాధాకరమన్నారు. కొనపూరి సోదరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ పోలిట్ బ్యూరోగా సాంబశివుడు రాష్ట్ర నాయకుడిగా రాములు తెలంగాణ ఉద్యమంలో ప్రజల మధ్యన ఉండి పోరాటం చేశారన్నారు తెలంగాణ రాష్ట్రానికి అంకితమయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఫైళ్ల రాజవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోనపురి కవిత రాములు, పడమటి మమతా నరేందర్ రెడ్డి, దేగల పాండు యాదవ్, దేశబోయిన సూర్యనారాయణ యాదవ్, మాద లావణ్య, శంకర్ గౌడ్, కొమురెల్లి బాలకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి.అఫ్రోజ్, కోనపురి శ్రీశైలం, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖల అధ్యక్షులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***వలిగొండ :*** మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మావోయిస్టు కీలక నాయకులు, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బిఆర్ఎస్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కోనపురి సాంబశివుడు 14వ వర్ధంతి సందర్భంగా బుధవారం టియుడబ్ల్యూ ఐజేయు యూనియన్ ఆధ్వర్యంలో సాంబశివుడికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం రాజకీయాలకు అతీతంగా అందరి కోసం ఆలోచన చేసిన మహోన్నత వ్యక్తి కొనపూరి సాంబశివుడని కొనియాడారు. ఆయన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్, యూనియన్ సభ్యులు గోదా అచ్చయ్య గౌడ్, నాగేల్లి వలి, పోలపాక బిక్షపతి, రాగిరు మల్లేశం పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారంగా ఎకరానికి 30 వేలు ఇవ్వాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, ఎస్సారెస్పీ కాలువలకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని, ఎస్సారెస్పీ కాలువలపై లస్కర్లను నియమించాలని, ఎస్సారెస్పీ కాలువలలో మొలిచిన చెక్కన తొలగించి, సిమెంట్ లైనింగ్ చేయాలని, ఎండిపోయిన పంట పొలాలను సమగ్రంగా రెవిన్యూ శాఖ అధికారులు పరిశీలన చేసి తగిన రిపోర్టును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, వరి పంట ప్రధానంగా నీళ్లు లేక ఎండిపోయే దశలో ఉన్నాయని తక్షణమే ఏప్రిల్ చివరి వరకు నీటిని ప్రభుత్వం అందజేస్తే పంటలను కాపాడుకోవచ్చని కోరుతూ మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు గడ్డం పాపయ్య, కూసు నాగరాజు, బద్దం శంబారెడ్డి, ఉప్పునూతల శ్రీను, ఉప్పునూతల అంజయ్య, లింగరాజు, పిట్టల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి

### – అమెరికా ఇంజనీర్లు క్రిస్, దరోట

హాలియా, మేజర్‌న్యూస్ : విద్యార్థులు కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకున్నట్లయితే ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చని అమెరికా ఇంజనీయర్‌లు క్రీస్ ధరోటలు అన్నారు. బుధవారం శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శించుకుని తిరిగి ప్రయాణంలో హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భాష పై పట్టు ఉన్నట్లతే కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాలలో తమకు సాఫ్ట్వేర్ కంపెనీలు ఉన్నాయని నైపుణ్యం కలిగిన విద్యార్థులకు తమ కంపెనీలో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్, యన్.గోపి నాయర్, మహమ్మద్ కరీం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.




### కోదాడ బాపూజీ గ్రంధాలయం ఎదుట

## బీఈడీ అభ్యర్థుల ఆందోళన

### పదోన్నతులు కుదించి స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని డిమాండ్



కోదాడ, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని బిఈడి అభ్యర్థుల నియోజకవర్గ అధ్యక్షుడు శివాజీ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడ పట్టణ పరిధిలోని బాపూజి శాఖ గ్రంధాలయం ఎదుట బుధవారం పదోన్నతుల ప్రక్రియకు వ్యతిరేకంగా అభ్యర్థులు నిరసనకు దిగారు. సీనియర్ ఎస్జీటీ టీచర్లకు 70శాతం మేరా పదోన్నతులు కల్పించడంతో బీఈడి అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. టీచర్ పోస్టుల ఖాళీలాల్లో 30 శాతం మాత్రమే నేరుగా భర్తీ చేస్తూ, 70 శాతం ఖాళీలు పదోన్నతులు కల్పిస్తుండం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్రంతో సహా ఇతర రాష్ట్రాల మాదిరిగా 70 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే నింపుతున్నట్లుగా, మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. పదోన్నతుల అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుని బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బీఈడీ అభ్యర్థులు రాంబాబు, శ్రీను, సందీప్, నరేష్, శోభ, సారిక, సుమ, తులసి, రమేష్ శ్రీరాములు, శ్రీకాంత్, రామారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే దావతే ఇఫ్తార్

### – కూర వెంకటేష్

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈనెల మార్చి 28 శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహించే దావతే ఇఫ్తార్‌కి ముస్లిం మైనార్టీ నాయకులందరూ తరలి రావాలని, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన పట్టణ మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బోనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ ఈనెల 28 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు స్థానిక వైయస్సార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఇఫ్తార్ కార్యక్రమానికి మైనార్టీ నాయకులందరూ భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని, అలాగే కుల మతాలకు అతీతంగా తరలిరావాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అలాగే రాష్ట్ర మైనారిటీ నాయకులు విచ్చేస్తున్నారు. కావున కుల మతాలకు అతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి.మజహార్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి షరీఫ్, ఎండి ఇబ్రహీం ఎండి ఆబిద్ అలీ, ఎండి సలావుద్దీన్,ఎండి ఎజాజ్ ఎండి సిరాజ్,ఎండి హమీద్, ఎండి జలీల్, ఎండి అఫ్రోజ్, ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్టలో టిఆర్ఎస్ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యాదగిరిగుట్ట పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు యజమాని నుండి ఓ ఇద్దరు మాజీ కౌన్సిలర్లు డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. ప్రశ్నించామని అంతమాత్రానికే కాంగ్రెస్ పార్టీ నాయకులు తమపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తాము సహించేది లేదని అన్నారు. యాదగిరిగుట్టకు అనేకమంది బతుకుదెరువు కోసం వస్తుంటారని కేవలం వారు మాత్రమే స్థానికులు అయినట్లుగా మాట్లాడడం ఇతరులను కించపరిచే విధంగా మాట్లాడడం సరి అయింది కాదని అన్నారు. స్థానిక పోలీసులు కూడా అధికార పార్టీ నాయకులకే వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. తాము కాంగ్రెస్ పార్టీ నాయకులపై వచ్చిన ఆరోపణలపై ప్రశ్నించామని అన్నారు. తమను బెదిరిస్తే బెదిరిపోమని కేసులు పెడితే భయపడమని అన్నారు. వారు ఇలాగే అధికారం ఉందని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తాము ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి ఏమీ జరగడం లేదని ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ యాదగిరిగుట్టలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొబ్బరి బొండాల దుకాణాలు, పెట్రోల్ బంకులు ఇతరత్రా వ్యాపార సముదాయాల వద్ద సీ టాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతకుముందు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద ధర్నా చేశారు తమపై ఇష్టం వచ్చినట్లు కేసులు పెడుతున్న కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం నశించాలని నినాదాలు చేశారు. అనంతరం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నాయకుల పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మిడి రాంరెడ్డి, గడ్డమీద రవీందర్ గౌడ్, పాపట్ల నరహరి, మిట్ట వెంకటయ్య, వెంకటేష్ ఆవుల సాయి, సత్యనారాయణ యాదవ్, కన్నయ్య పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## - బట్టుపల్లి అనురాధ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న మున్సిపల్ ఆఫీస్ ముందు జరుగు ధర్నాలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సుందరయ్య భవన్లో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పట్టణంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, మోరీలు, నీటి వసతి లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. నిర్మాణం పూర్తయిన ఇంకా ప్రారంభానికి నోచుకోని ఇంటిగ్రేడ్ మార్కెట్ భవనం, అంబేద్కర్ భవనం అలాగే అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు. లబ్ధిదారులకు పట్టా కాయితాలు ఇచ్చారు. కానీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు పూర్తి కాలేదు నిధులు శాంక్షన్ అయినా పనులు పూర్తి చేయనటువంటి అధికారుల వైఫల్యం తక్షణ మే పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లను ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇచ్చినటు వంటి హామీలలో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2,500 వెంటనే ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డు, పెన్షన్లు, వెంటనే ఇవ్వా లన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పైన జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యుడు వల్దాస్ అంజయ్య పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి సాయం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కందుల నవీన్ తల్లి కందుల పద్మ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం జరిగిన దశదిన కర్మకు నవీన్ పదవ తరగతి స్నేహితులు ఒక క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండం అశ్విన్ కుమార్, చిట్టబోయిన ఉపేందర్, కదిరేణి సురేష్, కొలిచెలిమి గణేష్, పాశం సూర్యప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మబిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలి

## మాజీ ఎంపీపీ పోలగోని సత్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు నిజాంలకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు అండగా నిలిచిన ధర్మబిక్షం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం అన్నారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు, దివంగత మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతిని మండల గౌడ సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన బస్టాండ్ ఉన్న ధర్మబిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లుగా ఎంపీగా పనిచేసిన ధర్మభిక్షం చట్టసభలో పీడిత ప్రజల గొంతుకై వినిపించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, వివిధ పార్టీల నాయకులు మారగోని అంజయ్య గౌడ్, పాలకూరి యాదయ్య గౌడ్, నకరేకంటి యాదయ్య గౌడ్, మాదగోని రాజేష్ గౌడ్, పొలగోని సైదులు, దేశిడి యాదయ్య గౌడ్, జాజుల స్వామి గౌడ్, పంతంగి స్వామి, గజ్జెల బాలరాజు, బి.లాలు, వెంకన్న, శంకర్, గోపగోని పాపయ్య, కట్కూరు లింగస్వామి, అంజి పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక వరం

## మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : సీఎం సహాయ నిధి పేదల పాలిట ఒక వరమని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆత్మకూరు (ఎస్) మండలం రామన్నగూడెం (ఏపూర్) గ్రామానికి చెందిన దొంగల సంజీవరెడ్డికి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును అందజేసి మాట్లాడారు. అనుకోని ప్రమాదాలకు గురైన, అనారోగ్యానికి గురైన నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక గొప్ప వరము అని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేంద్ర ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు బుధవారం లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, నాయకులు పాక నాగేష్, జంగయ్య, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# భూగర్భ జలాలను కాపాడాలి

## సాంస్కృతిక సారధి టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : మండలంలోని తొండ గ్రామంలో వేసవికాలంలో ప్రజలు నీటిని పొదుపు చేసుకోవాలని కోరుతూ సాంస్కృతిక సారధి కళాకారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటి పోకుండా నీటి నిల్వలు, చెక్ డ్యాంలు, ఊరకుంటల సామర్థ్యం పెంచాలని నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. యువత మాదక ద్రవ్యాలు వాడకం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికి కొత్త రుణాలు అందజేస్తాం

## కొప్పుల నిరంజన్‌రెడ్డి



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ అర్హులైన రైతులందరికి కొత్త రుణాలు అందజేస్తామని సింగిల్ విండో చైర్మెన్ నిరంజన్‌రెడ్డి అన్నారు. అడ్డగూడూర్ మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిఈఓ వెంకటేశ్వర్లు సంఘం సభ్యుల సమక్షంలో ఆస్తుల అప్పుల నివేదికను వెల్లడించారు. అనంతరం సింగిల్ విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన రైతులందరికి కొత్త రుణాలు అందజేస్తామన్నారు. అర్హులకు 80 శాతం రుణమాఫీ అయిందని మిగతా వారికి కూడా అతి త్వరలో రుణమాఫీ అవుతుందన్నారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ చెడే చంద్రయ్య, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, ఇటికాల చిరంజీవి, సహకార సంఘం డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సహకార సంఘం సభ్యులు, రైతులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అదృశ్యమైన యువకుడు మృతి

రాజపేట, మేజర్‌న్యూస్ : తండ్రి మందలించాడని ఇంట్లో ఎవరికి చెప్పకుండా అదృశ్యమైన యువకుడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని మల్లెగూడెంలో శివారులోని గుట్టల్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన యువకుడు రెడ్డబోయిన హరిబాబు అలియాస్ అభి తండ్రి మందలించాడని ఈనెల 21న ఇంట్లో చెప్పకుండా వెళ్ళిపోయాడు. గత మూడు రోజుల నుంచి యువకుడి ఆచూకీ కోసం బంధువుల ఇండ్లలో, ఇతర చోట్ల వెతకగా ఆచూకీ తెలియలేదు. దాంతో తండ్రి మల్లయ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ అనిల్ కుమార్ కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.కాగా బుధవారం రాజాపేట మండలంలోని కొండ్రెడ్డి చెరువుకు చెందిన రైతు కోతులను తరిమికొట్టే క్రమంలో యువకుడు చెట్టుకి వేలాడుతూ గమనించాడు. దీంతో మల్లెగూడెం గ్రామస్తులకు సమాచారం అందించిగా వారు పోలీసులకు సమాచారం అందించరు. యాదిగిరి గుట్ట రూరల్ సీఐ కొండలరావు ఆధ్వర్యంలో ఏఎస్ఐ మైసయ్య సిబ్బందితో సంఘటనలు చేరుకొని పంచనామ నిర్వహించి అనంతరం మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి. శవ పరీక్ష నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మైసయ్య తెలిపారు.

# బద్దం భగవంతు రెడ్డి దిశదినకర్మలో పాల్గొన్న ప్రముఖులు





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందారు బుధవారం దశదినకర్మ సందర్భంగా నాయకులు ప్రముఖులు పాల్గొని భగవంతు రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సామ రామిరెడ్డి నాయకులు బత్తిని సహదేవ్, గరిసే రవి, జిల్లా మైనార్టీ నాయకులు అబ్దుల్ రావుఫ్, గ్రామాల నాయకులు బంధుమిత్రులు అభిమానులు ప్రముఖులు పాల్గొన్నారు.

# నిత్య హోమం నిర్వహిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# గోవర్ధన్ రెడ్డికి ప్రకృతి రత్న పురస్కారం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెంకు చెందిన రైతు బిళ్ళపాటి గోవర్ధన్ రెడ్డి రాష్ట్రస్థాయి లో ప్రకృతిరత్న-2025 ఉగాది పురస్కారం అందుకున్నారు. గో ఆధారిత సహజ వ్యవసాయం పై మంగళవారం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో నిర్వ హించిన సదస్సులో విజయవాడ



పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ ఆథారిటీ చైర్మన్ శావల దేవదత్, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత వై వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నట్లు గోవర్ధన్ తెలిపారు. ఆవు మూత్రం, పేడ, ప్రకృతిలో లభించే వనరులతో వ్యవసాయం చేస్తు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

# పాపయ్య మృతి ప్రింటింగ్ ప్రెస్ లోకానికి తీరని లోటు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహా ప్రింటింగ్ ప్రెస్‌తో గత నలభై ఏళ్ళకు పైన ఆహ్వాన పత్రికల ప్రచురణలో ప్రజల మనసు గెలుచుకున్న నారబోయిన పాపయ్య ముదిరాజ్ మృతి ప్రింటింగ్ ప్రెస్ లోకానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్య గిరి అన్నారు. బుధవారం స్థానిక జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పాపయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొని పాపయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టూరీ అంజయ్య, ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, బుర్ర యాదయ్య, కనుకు రాజు, పోచం కన్నయ్య, బద్ది పడిగ సంతోష్, కనుకు మత్స్య గిరి, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలభివృద్ధి

## కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప

మునుగోడు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప అన్నారు. బుదవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో మంజూరు అయన 10 లక్షల రూపాయల సిసి రోడ్లుకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సన్న బియ్యం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సైదులు, చిలక రాజు నరసింహ, మందుల స్వామి, ఎల్లంకి రమేష్, అయితగోని నగేష్, అద్దంకి రామలింగం, అద్దంకి సుమన్, ఓర్సు వెంకన్న, బొడ్డుపల్లి వెంకన్న, పాలంచి సైదులు, కూరెల్ల యాదగిరి, కూతాటి సుదర్శన్, నాగార్జున నరసింహ, సిపిఐ నాయకులు మునుగోటి దయాకర్, మందుల శంకర్, గడ్డం స్వామి, జమ్ముల రాందాస్, దండు శేఖర్, బొడ్డుపల్లి సందీప్ పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి బాలుడి మృతి





నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బొప్పని రిషి (10) తండ్రి సురేష్ (లేట్) తన (బంధువు) బావ కల్లేపల్లి పవన్ తండ్రి లింగయ్య బైక్ (ఏపి 20 ఏకే 7790) పై కలిసి చిన్ననెమిల ఎక్స్ రోడ్డుకు వెళుతుండగా మిర్యాల గ్రామంలోనీ చెరువు కట్ట సమీపంలో పవన్ నడుపుతున్న బైక్ అదుపుతప్పి రోడ్డు పై స్కిడ్ కావడంతో వెనకాల కూర్చున్న రిషి రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయం కావడంతో సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రిషి తల్లి సుజాత ఫిర్యాదు మేరకు నిర్లక్ష్యంగా బైక్ నడిపిన పవన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేంద్రనాథ్ తెలిపారు.

# పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో మూడు సంవత్సరాల క్రితం 2.6 కోట్ల రూపాయలతో భువనగిరి మండల పరిధిలోని సిరివేణికుంట-నందనం బీటి రోడ్డు వేయడం జరిగింది. మరియు ఇదే సిరివేణికుంట-నందనం మార్గంలోని చిన్నేరు వాగు పై 4 కోట్ల రూపాయలతో హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు కూడా గతంలో పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రారంభించి, సగం వరకు పనులు చేయించడం జరిగింది. అనంతరం నిర్మాణ పనులు నిలిచిపోవడంతో, గ్రామ ప్రజల, నాయకులు, వివిధ పార్టీల పోరాటంతో ఇటీవల తిరిగి ప్రారంభమైన నిర్మాణ పనులను పైళ్ళ శేఖర్ రెడ్డితో పలువురు టిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు.

# టీయుడబ్ల్యూజే(ఐజెయు) నియోజకవర్గ అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్

చండూర్, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) నూతన అధ్యక్ష కార్యదర్శులుగా రాపోలు ప్రభాకర్, ముడుపు శ్యామ్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం చండూర్‌లోని రాజశ్రీ బంకేట్ హాల్లో అధ్యక్షులు కేసాని శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సమావేశంలో నూతన కమిటినీ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న సమక్షంలో ఎన్నిక చేశారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా మహేశ్వరం సతీష్, అధ్యక్షుడిగా చండూరు పట్టణానికి చెందిన రాపోలు ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా సంగెపు మల్లేష్(చండూరు), ముద్దం శ్రీనివాస్(మర్రిగూడెం), జాజుల స్వామి (మునుగోడు),





నక్క శ్రీనివాస్( నాంపల్లి), ప్రధాన కార్యదర్శిగా ముడుపు శ్యామ్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కర్నాటి వెంకటేశం, దొమ్మటి కృష్ణ, పల్లె యాదయ్య, ఈడెం గణేష్, కోశాధికారిగా సంగెపు మల్లికార్జున్ తదితరులను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ఆకుల రఘుమయ్య, ఎరుకల వంశీకృష్ణ, ముత్యాలు, వెంకన్న, ప్రభాకర్, మహేష్, నల్ల స్వామి, గంట శ్రీనివాసులు, మాధగోని ఆంజనేయులు, ఇంద్రసేనారెడ్డి, గాలింక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# యుడిఐడి పై అవగాహన

## - నాగిరెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో దివ్యాంగులకు యుడిఐడి కార్డుల పై మినీ మీటింగ్ హాల్‌లో అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహా రావు మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ కేవలం రాష్ట్ర స్థాయి పథకాలలో ప్రయోజనాలు అందుతున్నా యని ఇప్పుడు ఈ కార్డు తీసుకోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర స్తాయి ఫలాలు అందుకోవచ్చు అని దివ్యాన్గులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా గ్రామీభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ఈ కార్డుల పై సందేహాల మీద సమాధానాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో దివ్యాంగుల కోసం పని చేస్తున్న అన్ని అసోసియేషన్స్, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ శశికళ, యశోద ఎపివో శ్రీనివాస్, రాజేశ్వరి జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

## తాసిల్దార్ దశరథ నాయక్

చండూర్, మేజర్‌న్యూస్ : చండూర్ తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు 52మందికి చెక్కులను పంపిణీ చేసిన తహసీల్దార్ దశరథనాయక్ కార్యక్రమంలో పాల్గొన్న చండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొరిమి ఓంకారం, మార్కెట్ వైస్ ఛైర్మెన్ పోలు వెంకట్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కోడి శ్రీనివాసులు, సీపీఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్, మాజీ సర్పంచులు నల్లగంటి మల్లేశం, అబ్బనబోయిన లింగయ్య యాదవ్, బొమ్మరబోయిన సైదులు, భూతరాజు ఆంజనేయులు, పడసనబోయిన యాదయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, కడారి లక్ష్మణ్, ఇరిగి రాజు, మైపాల్ రెడ్డి, జూలురు వెంకటేశం, ఇరిగి వెంకటేశం, కన్నెబోయిన నాగరాజు, సంగేపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# పేదప్రజలకు రక్షణ నిలిచి దేశాన్ని కాపాడింది కమ్యూనిస్టులే



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : దేశాన్ని స్వాతంత్ర్యంనకు పూర్వం స్వాతంత్ర్యం తరువాత ఈనాడు పేద ప్రజలకు రక్షణగా నిలిచి దేశాన్ని కాపాడింది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన తెలంగాణ రైతాంగ పోరాట వీరుడు బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ధర్మభిక్షం రాజీలేని పోరాటం చేశారన్నారు. ఆయన నాయకత్వం,త్యాగం సమాజసేవ అలుపెరగని పోరాటం నేటి యువతకు ఆదర్శమన్నారు. రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా, మూడుసార్లు శాసనసభ్యులుగా పనిచేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఎనలేని సేవ లందించారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గీత కార్మికుల కోసం, ట్రేడ్ యూనియన్‌ల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని ఆయనను సర్మించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. నాయకులు దొంతగాని సత్యనారాయణ,యల్లావుల రమేష్, జడ వెంకన్న, మామిడి వెంకయ్య, చక్రాల వెంకన్న,బత్తిని నాగరాజు, కుక్కడపు లింగయ్య, బత్తిని ప్రసాద్, మంగయ్య, నలమాద వెంకటేశ్వర్లు, జక్కుల ర మణ పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రావులపెంట గ్రామానికి చెందిన ఉత్తెర్ల నాగరాజు తన యొక్క టిఎస్ 05 యుబి 5038 నెంబర్ గల ట్రాక్టర్‌లో మూసి నుండి తుపాకుల వెంకటేష్ అనే డ్రైవర్ ద్వారా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా తడకమళ్ల గ్రామశివారులో తమ సిబ్బందితో ఉదయం 6 గంటలకు అట్టి ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసి నేరస్తులను బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట హజరుపర్చినట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# క్యాన్సర్ నిర్ధారణ వైద్యశిబిరాన్ని విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఈ నెల 28వ తేదీన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ కోరారు. బుధవారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటు చేసిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ లక్షణాలు శరీరంలో చాలా రకాలుగా ఉండవచ్చుని కానీ కొన్ని సాధారణ లక్షణాలు నిరంతర అలసట,ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, జ్వరం, రాత్రివేళ చెమటలు, శరీరంలో ఏదైనా భాగంలో గడ్డలు లేదా స్త్రీలలో రొమ్ములలో గడ్డలు, రొమ్ములలో నొప్పి, లైంగింక సంబంధం తరువాత రక్తం రావడం, యోని నుండి దుర్వాసనతో కూడిన పీచు పదార్థం రావడం, నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు, గర్భాశాయ క్యాన్సర్ లక్షణాలు, నోటిలో గాయాలు, నోటిలో వాపు, మింగడంలో ఇబ్బందులు ఉన్న క్యాన్సర్ లక్షణాలుగా భావించి మీకు అందుబాటులో ఉన్న ఆశా కార్యకర్తలను సంప్రదించి 28న కోదాడలో నిర్వహించే క్యాన్సర్ వైద్య శిబిరానికి రావాలని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియ, సిహెచ్‌వో పద్మ, నర్సింగ్ అధికారులు రత్నమేరి, శివ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు తిప్పికొడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ అసెంబ్లీలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తన వాగ్ధాటితో ప్రశంసలందుకుంటున్నారు. తన నియోజకవర్గంతో పాటు, రాష్ట్రంలో ఉన్న,పలు వర్గాల సమస్యలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకొని వెళ్తున్నారు. దీంతో పాటు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు తిప్పికొడుతున్నారు. సభలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రుల పై ప్రతిపక్షనాయకులు మాట్లాడితే వెంటనే వారి మాటలను తిప్పికొడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే గొల్ల కురుమల సమస్యలు, గోపాల మిత్రల సమస్యలు, రేషన్ డీలర్ల సమస్యలను,ఆలేరు నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీ లో ప్రస్తావిచారు.దీంతో ఆయా వర్గాల వారు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం సాయంత్రం గోపాల మిత్రుల సోదరులు, మంగళవారం ఉదయం రేషన్ డీలర్ల అధ్యక్షుడు వారితో పాటు రేషన్ డీలర్ల కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కలిసి తమ సమస్యలను అసెంబ్లీ ప్రస్తావించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్వామివారి హుండీ లెక్కింపు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి పుణ్యక్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హుండీలోని కానుకలను బుధవారం నాడు లెక్కించారు. 65 రోజుల హుండీ ఆదాయం కొండకిందగల ఆధ్యాత్మిక వాడలో గల శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో హుండీ లెక్కింపు చేపట్టారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం 65 రోజుల హుండీ ఆదాయం లెక్కించిన ఆలయ అధికారులు. 65 రోజుల హుండీ ద్వారా వచ్చిన ఆదాయం, 4కోట్ల, 43 లక్షల, 04 వేల, 995 రూపాయల నగదు, 296 గ్రాముల బంగారం, 13కిలోల వెండి, హుండీ లెక్కింపు లో పాల్గొన్న ఆలయ ఈఓ భాస్కర్ రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది. తేదీ : 26/03/2025 శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి హుండీ లెక్కింపు ఆదాయం హుండీ ఆదాయ వివరాలు మొత్తం నగదు : 4,43,04,995, బంగారం, వెండి విరాళం: మిశ్రమ బంగారం: 296 గ్రాములు, మిశ్రమ వెండి: 13 కిలోలు, విదేశీ కరెన్సీ విరాళం అమెరికా - 1582 డాలర్లు, ఆస్ట్రేలియా 585 డాలర్లు, ఇంగ్లాండ్ - 10 పౌండ్స్, యూఏఈ - 115 దిరమ్స్, నేపాల్ - 80 రుపిస్, సౌదీ అరేబియన్ - 100 రియల్, సింగపూర్ - 10 డాలర్స్, కతర్ - 250 రియల్, ఒమన్ - 803 బైస, కెనడా - 260 డాలర్స్, మలేసియా - 17 రింగ్గిట్స్, కువైట్ 1/2 దినర్, న్యూజీలాండ్ 50 డాలర్స్, యూరో 20 యూరస్, భూటాన్ 160, ఇండోనేషియా 100000, నైజీరియా 100, శ్రీలంకా 150, థాయిలాండ్ 40, క్రోనర్ 120, మారిషస్ 100, పోలండ్ 10 పౌండ్స్, నిప్పన్ 1000 స్వామివారి ఖజానాకు సమకూరిందని ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు. ఈ ఆదాయం65 రోజులదన్నారు. అలాగే వివిధ దేశాల నుండి విదేశీ డాలర్లు కూడా భక్తులు స్వామి వారికి సమర్పించారని ఆలయ అధికారులు తెలిపారు. అత్యధికంగా అమెరికా డాలర్లు భక్తులు స్వామివారికి సమర్పించినట్లు అధికారులు తెలిపారు. సెలవు రోజులు రావటంతో భక్తులు అధిక సంఖ్యలో యాదాద్రి ఆలయానికి విచ్చేసి, ఆర్జిత సేవలు మొక్కు కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, కార్తీక దీపారాధనలు, మొక్కులు చెల్లించుకున్నారని అందుచేత ఆదాయం పెరిగిందని చెప్పవచ్చు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభా త సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంత రం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

## గూడూరు నారాయణ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు సౌగత్-ఎ-మోడీ క్యాంపెయిన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 32లక్షల పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఇందులో భాగంగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ ఆధ్వర్యంలో బుధవారం గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేష్ ద్వారా ముస్లిం సోదర,సోదరి మణులకు పవిత్ర రంజాన్ పండుగును పురస్కరించుకొని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊటూకూరి అశోక్ గౌడ్ చేతుల మీదగా రంజాన్ తోఫా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్రమైన రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, హిందూ, ముస్లింలు సోదర భావంతో మెలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు మహమూద్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఇంజమూరి ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, భువనగిరి సదానంద్ గౌడ్, ఎండి అస్గర్ అలీ, ఎండి అహ్మద్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ చక్రయ్య దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల హత్యకు గురైన మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంచు చక్రయ్య గౌడ్ దశదినకర్మకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్రయ్య గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, మిర్యాల గ్రామానికి తీరని లోటని అన్నారు. అనంతరం మండల పరిధిలోని తాళ్ల సింగారం మాజీ ఎంపీటీసీ తండు శ్రీనివాస్ తండ్రి తండు సూరయ్య దశదిన కర్మకు హాజరై 5000 రూపాయలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, యాస జనతా రెడ్డి, నాయకులు గుణగంటి వెంకన్న, కనకటి పల్ల వెంకన్న,ఇరుగు కిరణ్ కుమార్, అనంతుల శ్రీను, కనకటి నగేష్,రామచంద్ర రావు, బండపల్లి సాగర్, భూరెడ్డి సంజీవరెడ్డి, జటంగి గణేష్ యాదవ్, దేవరకొండ సాయి,మూడు మోహన్ నాయక్, పాండవుల లింగయ్య, తాడూరి లింగయ్య,పల్స లింగయ్య,వల్లమల్ల జయాకర్, విద్యాసాగర్, నకిరేకంటి మధు, శ్రీకాంత్, సురేందర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



